ABN ఆంధ్రజ్యోతి

# ఇన్ సర్వీస్ టీచర్లకు 'టెట్' మినహాయించాలి

## - పీఆర్టీయూ




సమావేశంలో ప్రసంగిస్తున్న కన్నన్

చిత్తూరు సెంట్రల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఇన్‌సర్వీసు టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిప్రసాద్, జిల్లా అధ్యక్షుడు కేఎస్ కన్నన్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక గిరింపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు ప్రసంగించారు. ఇప్పటికే పనిచేస్తున్న టీచర్లు టెట్ రాయాలని నిర్బంధం చేస్తున్న క్రమంలో విద్యాహక్కు చట్టం 2009ని సవరించాలని కోరారు. 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానం అమలు, ఏకీకృత సర్వీసు రూల్స్‌కు సంబంధించి కోర్టు కేసులు పరిష్కరించి, డీఈవో, డీవైఈవో, ఎస్‌సీఈఆర్టీ, డైట్, జూనియర్ లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. డీవైఈవో పోస్టు ఎఫ్ఏసీ ఇచ్చే సందర్భంలో జడ్పీ హెచ్ఎంలను పరిగణనలోకి తీసుకోవాలని, పెండింగ్ పీఆర్సీ, డీఏ అరియర్స్ బకాయిలు విడుదల చేయాలని, హైస్కూల్ ప్లస్‌కు సంబంధించి శాశ్వత పోస్టులు భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో టీచర్లు పాల్గొన్నారు.